ప్రజాశక్తి
బుధవారం 3 ఏప్రిల్ 2024 5 శ్రీ సత్యసాయి

కలెక్టర్ ఎం.గౌతమి

ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్

కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

◆ 11 అసెంబ్లీ స్థానాల్లో ప్రకటన

◆ మూడు ఎమ్మెల్యే, రెండు పార్లమెంట్ పెండింగ్

తాడిపత్రి

గుజ్జల నాగిరెడ్డి

గుంతకల్లు

కె.ప్రభాకర్

రాయదుర్గం

ఎంబి.చిన్నప్పయ్య

ఉరవకొండ

వై.మధుసూదన్‌రెడ్డి

శింగనమల

సాకే శైలజానాథ్

రాప్తాడు

శంకరయ్య

హిందూపురం

వి.నాగరాజు

మడకశిర

కె.సుధాకర్

కదిరి

కెఎస్.షానవాజ్

పెనుకొండ

పి.నరసింహప్ప

పుట్టపర్తి

మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకుగానూ 11 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. అనంతపురం, కళ్యాణదుర్గం, ధర్మవరం నియోజకవర్గాలు మినహా మిగిలిన వాటిన్నింటికీ ఒకేసారి అభ్యర్థులను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పేర్లను మంగళవారం నాడు ప్రకటించారు. అనంతపురం, హిందూపురం రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ప్రకటించిన వరకు అభ్యర్థులు ఏ మేరకు వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపగలుగుతారన్న చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. వీరి ప్రభావం ఏ ప్రధాన పార్టీ గెలుపోటములపై పడనుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్ ప్రభావం ఎవరిపై పడనుందో ?

రాష్ట్ర విభజన వరకు కూడా కాంగ్రెస్ జిల్లాలో బలమైన పార్టీగా ఉండేది. విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పూర్తిగా దెబ్బతింది. 2014, 2019 ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగిన ఓట్లు రాలేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు, వామపక్షాలు కలసి పోటీ చేస్తున్నాయి. ఇండియా వేదికగా కేంద్రంలోని బిజెపి, దానికి మద్దతుగా రాష్ట్రంలో నిలుస్తున్న టిడిపి, వైసిపికిలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు కలసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విధానపరంగా ప్రభావితం చూపే అకాశం ఉండనుంది. వెనుకబడిన అనంతపురం జిల్లాకు కేంద్రంలోని బిజెపి నిర్లక్ష్యం చేస్తున్నా రాష్ట్రంలో అధికారంలోనున్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి గట్టిగా ప్రశ్నించలేని పరిస్థితుల్లో ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీ కింద మూడు సంవత్సరాలు మాత్రమే ఏడాదికి రూ.50 కోట్లు నిధులిచ్చి చేతులెత్తేసింది. అదే విధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం పనులు ఇప్పటికీ నత్తనడకనే సాగుతున్నాయి. బెల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ప్రహరీకే పరిమితమయ్యింది. ఇలా బిజెపి అనేక విధాలుగా రాష్ట్రానికి అన్యాయం చేసినా ప్రశ్నించలేని స్థితిలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలున్న నేప థ్యంలో ఇండియా వేదికలో పార్టీలు కలసి రాష్ట్రంలో పోటీ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండ గడుతూ ప్రజల్లో మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి కాంగ్రెస్ వేదిక ప్రభావం చూపు తుందని రాజ కీయ విశ్లేషకులు భావిస్తు న్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంబి.చిన్నప్పయ్య, ఉరవకొండకు వై.మధుసూదన్‌రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గానికి కావలి ప్రభాకర్, తాడిపత్రి నియోజక వర్గానికి గుజ్జల నాగిరెడ్డి, శింగనమలకు డాక్టర్ సాకే శైలజానాథ్, రాప్తాడుకు ఆది ఆంధ్ర శంకరయ్య, మడకశిరకు కరికెర సుధాకర్, హిందూపురం నియోజకవర్గానికి వి.నాగరాజు, పెనుకొండకు పి.నరసింహప్ప, పుట్టపర్తికి మధుసూదన్‌రెడ్డి, కదిరికి కెఎస్.షానవాజ్‌ల పేర్లను ప్రకటించింది.

అనంత ఎస్పీ, కలెక్టర్‌పై వేటు..!

◆ ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు

◆ ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం ఆదేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికల సంఘం అనంతపురం జిల్లా ఇద్దరు ఉన్నతాధికారులపై బదిలీ వేటు వేసింది. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ అన్బురాజన్‌లను బాధ్యతల నుంచి తప్పిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ ఎన్నికల్లో వారికి ఎక్కడా ఎన్నికల బాధ్యతలు అప్పగించవద్దని కూడా సూచించినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఆ ఇద్దరు అధికారులు జిల్లాకు వచ్చి సరిగ్గా ఏడాది కూడా పూర్తవలేదు. వీరు అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు విపక్షాల నుంచి వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా ఓటర్ల జాబితాలో అనంతపురం జిల్లాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయన్న ఆరోపణలొచ్చాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘమే నేరుగా జిల్లాకు వచ్చి క్షేత్ర స్థాయి పరిశీలన సైతం చేపట్టి దిగువ స్థాయి అధికారులపైనా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత జరిగిన ఓటర్ల జాబితా పరిశీలనలోనూ లోపాలున్నట్టు కొంత మంది నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. వీటిన్నింటినీ పరిశీలించిన ఎన్నికల సంఘం కలెక్టర్, ఎస్పీ బదిలీకి చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి బాధ్యతలు చేపట్టి ఈనెల 11వ తేదీకి సరిగ్గా సంవత్సరం పూర్తవుతుంది. అంటే ఇప్పటికి ఇంకా ఏడాది కూడా పర్తవలేదు. ఎన్నికలు అయిపోయే వరకు ఆమె కొనసాగుతుందని అందరూ భావించారు. కాని ఎన్నికల సంఘం అనూహ్యంగా ఆమెపై బదిలీ వేటు వేసింది. ఇక జిల్లా ఎస్పీ అన్బురాజన్ బాధ్యతలు చేపట్టి సరిగ్గా ఆరుమాసాలు కూడా పూర్తవలేదు. గతేడాది సెప్టెంబర్ 17వ తేదీన ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇంతలోనే ఆయనపైనా బదిలీ వేటు పడటం గమనార్హం. ఆయన కడపలో చాలా కాలం పనిచేసిన సమయంలో అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐపై కేసు నమోదు చేసే విషయంలో ఈయన కీలకంగా వ్యవహరించారన్న ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల సంఘం ఈయనపై వేటు వేసి ఉండవచ్చునన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బదిలీ వేటు పడిన ఇద్దరు అధికారుల స్థానంలో కొత్త వారిని ఎవరిని నియమిస్తారన్నది ఇంకా తేలలేదు. వీరిని మాత్రం వెంటనే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

వడదెబ్బపై అప్రమత్తత అవసరం : కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎండ తీవ్రత వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుత వేసవి కాలంలో ఎండల్లో బయట తిరగరాదన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ కార్యాలయాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను ఉంచాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరం అయినన్ని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడదెబ్బ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. వేసవి ముగిసే వరకు అన్ని గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎండవేడిమి, వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమలను నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీలకు తాగునీటి సౌకర్యం, నీడ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ ఎస్‌వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, డ్వామా పీడీ విజయ ప్రసాద్, విద్యాశాఖ ఏడీ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జున, ఐసిడిఎస్ పీడీ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

కావాలనే పింఛన్ల పంపిణీ ఆలస్యం

టిడిపి జిల్లా అధ్యక్షుడు బివి.వెంకటరాముడు



డిఆర్ఓకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఉద్ధేశపూర్వకంగానే పింఛన్ల పంపిణీని ఆలస్యం చేస్తూ, టిడిపి, ఎన్నికల కమిషన్‌పై నిందలు వేస్తున్నాడని టిడిపి జిల్లా అధ్యక్షుడు బివి.వెంకటరాముడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో వద్ధులు, వికలాంగులకు ఇతరులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు ఇవ్వాలని కోరుతూ డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఖజానాలో ఉన్న నిధులను తన సొంత కాంట్రాక్టర్లకు చెల్లించినందునే ఖజానా మొత్తం ఖాళీ అయ్యిందన్నారు. సకాలంలో పింఛన్లు ఇవ్వడానికి నిధులు లేక ఆ నెపం టిడిపిపై వేస్తూ పింఛన్ల వ్యవహారాన్ని కూడా జగన్‌రెడ్డి రాజకీయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లపై ఎన్నికల కమిషన్ వైసీపీకి అనుకూలంగా ఉన్నారని వారిని తప్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇవన్నీ తెలిసి కూడా టిడిపిపై బురద చల్లడం జగన్ రెడ్డి రాజకీయమన్నారు. సచివాలయాల సిబ్బందితో వెంటనే పింఛన్లు పంపిణీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, నాయకులు గూడూరు ఓబులేసు, దయ్యాల ఉమాపతి, మాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సొమ్ము చోరీ

బ్యాంకు నుంచి డ్రా చేసుకుని ఇంటికెళ్తుండగా రూ.5.90 లక్షల అపహరణ

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

గోరంట్ల పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సొమ్మును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బ్యాంకు నుంచి రూ.5.90 లక్షల నగదును డ్రా చేసి ఇంటికి తీసుకెళ్తుండగా దొంగలు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం గోరంట్లలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... గోరంట్ల పట్టణానికి చెందిన మదన్ మోహన్ రెడ్డి ఆర్మీలో పని చేసి తొమ్మిది నెలల క్రితం రిటైర్డ్ అయ్యాడు. ఈయన గోరంట్ల పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్‌లో తన అకౌంట్‌లో ఉన్న రూ.50 వేలు అదే బ్యాంకులో ఆయన భార్య పేరుపై ఉన్న రూ.5.40 లక్షలను డ్రా చేశాడు. డ్రా చేసిన మొత్తం సొమ్ము రూ.5.90 లక్షలను తీసుకుని తన స్కూటీ డిక్కీలో పెట్టుకున్నాడు. ఈయన పిల్లలు శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతుండగా వారిని ఇంటికి తీసుకెళ్లేందుకు వాహనాన్ని పాఠశాల బయట ఉంచి లోపలికి వెళ్లాడు. ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీలో ఉంచిన నగదును ఎత్తుకెళ్లారు. పాఠశాల లోపలి నుంచి వచ్చి చూడగా స్కూటీ డిక్కీ తెరిచి ఉండడాన్ని చూసి అందులో చూడగా నగదు మాయం అయినట్లు గుర్తించాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి-అగళి

స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ సం యుక్త ఆధ్వర్యంలో ఆర్.డి.టి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన 'బాల్య వివాహాలను అరికడదాం-ఆడబిడ్డలను కాపాడుదాం' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చిన్నారులకు లఘు చిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యల(బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు)ను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై వివరించారు. ముఖ్య అతిథులుగా మడకశిర సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఆర్ఐ గుర్రన్న, ఎఎస్ఐ శ్రీరాములు పాల్గొన్నారు. సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఆర్.డి.టి రొళ్ల ఏరియా టీం లీడర్ ఓబులేసు మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్.డి.టి ప్రాజెక్ట్ సమన్వయకర్త సరస్వతి, ఉపాధ్యాయులు వలిఫాతులషెక్, సుధానంద, ప్రియ, ప్రశాంతి, శమంతకమని, పద్మజ, శివలక్ష్మి, ధన్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ పద్మ, చిన్నారులు పాల్గొన్నారు.

ఖాద్రీశుని హుండీ ఆదాయం రూ. 45 లక్షలు

కదిరి టౌన్ : ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని 15 రోజుల్లో భక్తులు శ్రీవారికి సమర్పించిన హుండీల్లోని కానుకలను మంగళవారం లెక్కించగా రూ. 45,22,374 ఉన్నట్లు ఇఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం కూడా కొనసాగుతుందని ఇఓ తెలిపారు. పర్యవేక్షణ అధికారిగా జిల్లా దేవాదాయ శాఖ సీనియర్ సహాయకులు రమేష్‌బాబు వ్యవహరించారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, కెనరా బ్యాంకు కదిరి మేనేజర్ మధుసూదన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి కోసం గ్రామస్తుల నిరసన

రోడ్డుపై బైఠాయించి ఆందోళన

పెనుకొండ, పావగడ రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఆర్.మరువపల్లి గ్రామస్తులు

తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.మరువపల్లి గ్రామస్తులు

ప్రజాశక్తి-రొద్దం

తాగునీటి కోసం మండల పరిధిలోని ఆర్.మరువపల్లి గ్రామస్తులు ఆందోళనబాట పట్టారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రోడ్డుపై బైటాయించి నిరసనకు దిగారు. దాదాపు నాలుగు నెలల నుంచి సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ, పావగడ ప్రధాన రహదారిలో ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా బైటాయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఒక్కరోజు కూడా గ్రామంలో నీటిసమస్య లేదన్నారు. గడిచిన రెండేళ్ల నుంచి నీటి సమస్య తీవ్రం అయ్యిందన్నారు. నాలుగు నెలలుగా బిసి కాలనీకి నీటి సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. బిసి కాలనీకి నీటిని సరఫరా చేసే బోరుబావి చెరువు వద్ద ఉందన్నారు. ఇది రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో నీటి సరఫరా కావడం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చేసేది లేక ఆందోళన బాట పట్టామన్నారు. తక్షణం నీటి సమస్యను పరిష్కరించాలని అంత వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. గ్రామస్తుల ఆందోళన విషయం తెలుసుకున్న ఎంపీడీవో కేశవరెడ్డి అక్కడ చేరుకుని సమస్యను అడిగి తెలుసుకున్నారు. అక్రమంగా పంచాయతీ నీటిని వాడుకుంటున్న కనెక్షన్లను తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ఎంపిడిఓ హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షులు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, నరసింహులు, టైలర్ ఆంజనేయులు, వీరాంజి, గ్రామస్తులు జయశేఖర్, శ్రీనివాసులు, జయరాములు, శ్రీకాంత్, శ్రీధర్, మారుతితో పాటు మహిళలు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించమంటే కేసులు పెట్టారు..!

విజిలెన్స్, ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు గుత్తేదారులు సన్నద్ధం

బిల్లుల కోసం కమిషనర్‌కు వినతిని ఇస్తున్న గుత్తేదారులు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా 15 మంది గుత్తేదారులు గత ఏడు నెలల కాలంగా పట్టణ వ్యాప్తంగా వివిధ అభివద్ధి పనులు చేపట్టారు. దానికి సంబంధించి సుమారు రూ.3 కోట్ల వరకు పురపాలక సంఘం అధికారులు బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఆ బిల్లులను చెల్లించక పోగా డబ్బులు ఖర్చు చేసి పనులు చేసిన గుత్తేదారులపై మున్సిపల్ అధికారులు కేసులు పెట్టారు. దీంతో గుత్తేదారులు అధికారులపై విజిలెన్స్, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

హిందూపురం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న అకౌంట్స్, ప్రీ ఆడిట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ఆర్థిక సంవత్సరం గుత్తేదారులు చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు సుమారు రూ.3 కోట్ల వరకు నిలచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న గుత్తేదారులు ఒక్క సారిగా ఆగ్రహానికి గూరై సోమవారం నాడు అకౌంట్ సెక్షన్ గదిలో ఓ అధికారి బల్లమీద ఉన్న అద్దాన్ని పగుల కొట్టారు. బల్ల మీద ఉన్న కాగితాలు, కంప్యూటర్ మానిటర్‌ను బల్ల మీదే పడేశారు. లక్షలాది రూపాయలను అప్పు చేసి పట్టణంలో సిసి రోడ్లు, సిసి డ్రెయినేజీ తదితర అభివృద్ధి పనులను గుత్తేదారులు చేశారు. వీటికి సంబంధించి ఇంజినీరింగ్ అధికారులు ఎం రికార్డు చేసి, బిల్లును అకౌంటింగ్ విభాగానికి పంపారు. వాటిని పరిశీలన చేసి అన్ని బిల్లులు సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు అకౌంటింగ్, ప్రీ ఆడిట్ అధికారులు సమన్వయంతో బిల్లును మంజూరు చేయాల్సి ఉంది. అయితే అధికారుల సమన్వయ లోపంతో బిల్లుల మంజూరు కాలేదు. అధికారులు చేసిన నిర్లక్ష్యానికి తామందరం అప్పుల పాలై రోడ్డున పడ్డామని గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు ఆవేశంలో చేసిన చిన్న తప్పును పట్టుకుని తమపై కేసులు నమోదు చేయడంపై వారు మరింత ఆగ్రహానికి గూరవుతున్నారు. అకౌంటింగ్ సెక్షన్ అధికారులు ఓ గుత్తేదారుడి పేరుతో ఉన్న బిల్లులను మరో గుత్తేదారు పేరుతో అప్లోడ్ చేశారని, ఇది కాకుండా మరికొందరు అధికారులు ఏమి చేశారో అన్ని అధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటితో విజిలెన్స్, ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్దం అవుతున్నామని గుత్తేదారులు చెబుతున్నారు.

గుత్తేదారులకు కేసుల బహుమతి

హిందూపురం పురపాలక సంఘంలో గత 7నెలల కాలంగా జరిగిన బిల్లులు మార్చి నెలలో అన్నీ మంజూరు అవుతాయని గుత్తేదారులకు ఎదురు చూశారు. బిల్లులు మంజూరు కాక పోగ ఎదురు చూస్తున్న గుత్తేదారులకు కేసులు బహుమతిగా లభించాయి. ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో పారదర్శకత తీసుకురావాలని సిఎఫ్ఎంఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానమే గుత్తేదారులకు శాపంగా మారింది. ప్రభుత్వ నిధులతో పాటు ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సాధరణ నిధులకు సంబందించిన ఖాతాలన్ని సిఎఫ్ఎంఎస్‌లోకి వస్తాయి. చేసిన పనులకు బిల్లులు సకాలంలో మంజూరు కాక పోవడం, గట్టిగా అడిగినందుకు కేసులు పెట్టడంతో గుత్తేదారులు అభివృద్ధి పనులు చేయమని చేతులెత్తేశారు. దీంతో పురపాలక సంఘాల్లో అత్యవసరమైన చిన్నచిన్న పనులు చేయడానికి సైతం ఎవరూ ముందుకు రావాడం లేదు. మొత్తం మీద హిందూపురం మున్సిపాల్టీలో ఇంజినీరింగ్, అకౌంటింగ్, ప్రీ ఆడిట్ సెక్షన్ల మధ్య సమన్వయ లోపం కారణంగా పనులు పూర్తి చేసిన గుత్తేదారులు నిండా మునిగిపోవడంతో పాటు పోలీస్ కేసులు బహుమతిగా లభించాయి.

ఆకౌంట్ సెక్షన్ లో ఆందోళన చేస్తున్న గుత్తేదారులు (ఫైల్ ఫోటో)

పేదల ద్రోహి చంద్రబాబు : ఎమ్మెల్యే కేతిరెడ్డి

కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన వారు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అవ్వ, తాతలకు పింఛను అందకుండా చంద్రబాబు తన మనుషుల ద్వారా ఈసీకి ఫిర్యాదు చేయించి పంపిణీని నిలిపివేయించారని, ప్రజలు ఎన్నికల్లో టిడిపికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. పింఛను అందక లబ్ధిదారులు బాధపడుతుంటే చంద్రబాబు రాక్షసానందం పొందుతున్నారన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం 375 కుటుంబాలు వైసిపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. నియోజకవర్గాన్ని అభివద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపామన్నారు. నేతన్న నేస్తం ద్వారా ఐదేళ్లలో ఒక్కో కుటుంబానికి రూ. 1.2 లక్షల సాయం అందించారన్నారు. మళ్లీ జగన్ సిఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. 37వ వార్డులో కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపికి చెందిన నారాయణస్వామి, ఎర్రా వెంకటస్వామి, శంకర, చంద్రశేఖర్, ముల్లా మహబూబ్‌బాషా, చింతగింజల శ్రీనివాసులు, గుర్రం వెంకటనారాయణతో పాటు 270 కుటుంబాలు, 20వ వార్డు ఇన్‌ఛార్జి ఉడుముల రామచంద్ర ఆధ్వర్యంలో చక్రపాణి, శంకర, మహేష్, బాబ్‌జాన్, అన్వర్‌బాషా, మద్దన నాగరాజు, మాదన చంద్రశేఖర్, కేతా గోపాల్‌తో పాటు 105 కుటుంబాలు వైసిపిలో చేరాయి. కార్యక్రమంలో పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, ప్రకాష్, చాంద్‌బాషా, కేశగాళ్ల క్రిష్ట, రాజగోపాలరెడ్డి, నాగభూషణరెడ్డి, కంబగిరి, మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, బొమ్మా హరి, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్థసారథి, సవితమ్మ

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పార్థసారథి, సవితమ్మ

ప్రజాశక్తి -పెనుకొండ రూరల్

టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని హిందూపురం ఎంపి, పెనుకొండ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థులు బికె.పార్థసారథి, సవితమ్మ పేర్కొన్నారు. వారు మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని కోనాపురం, మంగాపురం, కొండాపురం, కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ముందుగా వారికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు బాబు ష్యూరిటీ-భవిషత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సాయంత్రం నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురం, తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, చిన్న వెంకటరాముడు, కేశవయ్య, శ్రీనివాసులు, సూర్యనారాయణ, శ్రీరాములు, నారాయణస్వామి, నారాయణ నాయక్, చంద్రకాంతమ్మ, వెంకటరమణ, రామలింగ నాయుడు, రఘువీర, శివశంకర్, ప్రసాద్, సుబ్బు, గిరి, హనుమంతు, నాగరాజు, బాబుల్‌రెడ్డి, రియాజ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి విముక్త ఎపినే కూటమి లక్ష్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

ప్రజాశక్తి -పెనుకొండ రూరల్

వైసిపి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకే కూటమిగా ప్రజల్లోకి వస్తున్నాం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛ లేదన్నారు. ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారన్నారు. ఐదేళ్లలో ఎంతో మంది దళితులను హత్యకు గురి కాగా సిఎం జగన్ ఏ ఒక్క ఘటనపై కూడా స్పందించలేదన్నారు. జగన్ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ప్రతి నెల 1వ తేదీ వేతనాలు అందడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆయా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

'సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి'

ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణురెడ్డి

ఓట్లు అభ్యర్థిస్తున్న దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అభ్యర్థులను గెలిపిస్తాయని అభ్యర్థి దీపిక, పరిశీలకులు వలివేటి రాజారెడ్డి, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రూరల్ మండలంలోని బేవినహళ్లి, చలివెందుల గ్రామపంచాయతీ పరిధిలోని మీనగుంటపల్లి, చలివెందుల, రాచపల్లి గ్రామాల్లో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి వైసిపిని ఆశీర్వదించాలని కోరారు. హిందూపురం నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా సిఎం జగన్ దీపికా, బోయ శాంతమ్మలను ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులుగా ఎంపిక చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి, స్థానిక సర్పంచి ఆనంద్, నాయకులు నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపి అభ్యర్థి పార్థసారథి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపి అభ్యర్థి పార్థసారథి

చిలమత్తూరు : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక ఈద్గా మైదానంలో ముస్లింలు నిర్వహించిన ఇఫ్తార్‌విందులో టిడిపి హిందూపురం ఎంపి అభ్యర్థి బికె. పార్థసారథి పాల్గొన్నారు. ముస్లింలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రీన్ పార్క్ నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, డైమండ్ బాబా, ఆర్ఎంఎస్ షఫీఉల్లా, ఖాజాసాబ్, ఆటో ఖలీమ్, రఫిక్, నూరుల్లా, ముస్తఫా, గౌస్‌బాషా, చాంద్‌బాషా, అల్తాఫ్, అతావుల్లా, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవుల పథకాల పోస్టర్ విడుదల

మడకశిర : క్రైస్తవుల కోసం టిడిపి అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్‌ను మంగళవారం టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆవిష్కరించారు. టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ జగన్ సిఎం అయిన తర్వాత క్రైస్తవులకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి క్రైస్తవులే బుద్ధి చెబుతారన్నారు. క్రిస్టియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు 11 సంక్షేమ పథకాలు ఇచ్చాడని, ఇప్పుడు క్రైస్తవుల కోసం సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రకటించారని, మొత్తం 17 సంక్షేమ పథకాలను ప్రతి క్రిస్టియన్ గడపకూ తీసుకెళ్తామని తెలిపారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : కందికుంట

తలుపుల : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని వేపమానిపేట పంచాయతీలోని పెద్దపల్లి, చదల వాండ్లపల్లి, వేపమానిపేట, హరిజనవాడ, మామిళ్లవారిపల్లి, ఉసయ్యగారిపల్లి, శింగనపల్లిలో మంగళ వారం కందికుంట ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. ఆడపడుచులు హారతులు ఇవ్వగా, నాయకులు గజమాలలు వేసి స్వాగతం పలికారు. కందికుంట ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రచారంలో మండల నాయకులు అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు

టిడిపి ఎన్నికల ప్రచారం

పుట్టపర్తి : ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా సింధూరరెడ్డి, హిందూపురం ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ప్రజలను కోరారు. వారు మంగళవారం కొత్త చెరువులోని ధర్మవరం రోడ్డు ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వైసిపి పాలనలో ప్రజలు విసుగు చెందారని, పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డిపో భాస్కర్, రాహుల్, వెంకటేశు, పెద్దన్న పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పింఛన్లను సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేయాలి

టిడిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒలకు వినతుల వెల్లువ

ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న మడకశిర టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-మడకశిర

జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఎంపిడిఒ కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు. మడకశిరలో మంగళవారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాలంటీర్లకు బదులుగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను సొమ్ము పంపిణీ చేయాలని కోరారు. సకాలంలో పింఛన్లు అందించలేకపోవడానికి టిడిపినే కారణమని బురద జల్లడం తగదన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, అశ్వత్థమప్ప, బొజ్జప్ప, జనసేన శివాజీ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రకాష్, పుల్లయ్య చౌదరి, రాజగోపాల్, రామాంజనేయులు, ఎంపిటిసి నగేష్, ఓబన్న, పరమేష్, నాగరాజు, బాబు, కిష్టప్ప, హనుమంతేగౌడ్, నరేష్, ఈశ్వర్, సాగర్, డిష్ రమేష్, రంగనాథ్, సిద్ధు, ఈశ్వరప్ప, రామాంజప్ప, గురుసిద్ధప్ప, శివానంద, నరసయ్య, నరసేగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామ్‌గౌడ్ పాల్గొన్నారు.

అగళి : సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించాలని కోరుతూ టిడిపి మండల కన్వీనర్ కుమారస్వామి ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు ఎంపిడిఒకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో చిదానందప్ప, గోవిందప్ప, అలీఖాన్, శివలింగప్ప, బ్యాడిగెర లోకేష్, ఎంపిటిసి నాగోజి, వన్నేష్, ఉమేష్, దినేష్, రామచంద్రప్ప, శంకర్‌ప్రసాద్, బోమసానిపల్లి మంజు, లింగరాజు, సన్నప్ప, మధుడి మంజు, హనుమంతరాయప్ప, తిప్పేస్వామి, మహేష్ పాల్గొన్నారు.

గోరంట్ల : మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ సూర్య నారాయణకు వినతి పత్రం అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ ఆలస్యం కాకుండా ప్రతినెలా పింఛన్లను అధికారుల ద్వారానే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేణు, జయరాం, రామ్మోహన్, నరసింహులు, ఉత్తమ్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసు లు, బాలకృష్ణచౌదరి, అశోక్, హరి, జనసేన పార్టీ నాయకులు సంతోష్, వెంకటేష్ పాల్గొన్నారు.

గాండ్లపెంట : పింఛన్లను మండలంలో వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కె.రామనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు డి.ఆనం ద్, అక్రమ్‌బాషా, ఆంజనేయులు మాట్లాడుతూ పింఛను సొమ్ము అందక వికలాంగులు, వృద్ధులతో పాటు పలువురు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాలంటీర్లను తొలగించడం వల్ల అధికారులే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను సొమ్ము అందజేయాలని కోరారు.

పుట్టపర్తి : సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పింఛనుదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయాలని కోరుతూ టిడిపి నాయకులు కొత్తచెరువు ఎంపిడిఒ సిద్ధారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, కేశప్ప, చికెన్ సెంటర్ వెంకటేష్, పెద్దన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛను పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒ సుహాసినమ్మకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సర్పంచి బాలాజీ, సత్యనారాయణ, చౌడప్ప, గోవిందరెడ్డి, డీఎస్ఎల్ శ్రీనివాసులు, మోద రవి, వడ్డెర శ్రీనివాసులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను ఇవ్వాలని కోరుతూ టిడిపి మాజీ సర్పంచి కుపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కదిరి రూరల్ ఎర్రదొడ్డి పంచాయతీ సచివాలయంలో సెక్రటరీ శారదకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్‌నాయక్, శంకర్‌రెడ్డి, మూలంటి అంజి, నాగభూషణ్, రాజు, కరుణాకర్‌రెడ్డి, సూర్యనారాయణ, కుందనం శీన, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

రొళ్ల : మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛను పంపిణీ చేయాలని కోరుతూ టిడిపి సీనియర్ నాయకులు లెజెండ్ సుధాకర్, జయరామిరెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో గుడిబండ ఎంపిడిఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు భోజరాజు, మురిసిద్దప్పస్వామి, జనార్ధన్, నాగరాజు, హనుమేష్, హనుమప్ప, డీలర్ నాగరాజు పాల్గొన్నారు.

రొద్దం : పింఛను లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛను ఇవ్వాలని కోరుతూ టిడిపి మండల కన్వీనర్ నరహరి ఆధ్వర్యంలో నాయకులు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కేశవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి నాగరాజు, సుబ్బరత్నమ్మ, చంద్రమౌళి, రొద్దం నర్సింహులు, చిన్నప్పయ్య, పుల్లప్ప చౌదరి, సింగిల్‌విండో అధ్యక్షులు ఆంజనేయులు, నర్సింహులు, అశ్వత్థనారాయణ, వీరాంజనే యులు, మురళి, వాల్మీకి చంద్రశేఖర్, హరీష్, రుద్ర, నాగరాజు, తిరుపాల్‌నాయుడు, నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పు చేసిన వారిపై చర్యలు

ప్రజాశక్తి కథనాలకు స్పందన

లేపాక్షి : స్థానిక మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు సంబంధించి ప్రజాశక్తిలో ప్రచురించిన 'విద్యార్థులా పనిమనుషులా?' అనే కథనానికి స్పందించిన ఎజిఒ రాజేంద్రకుమార్ మంగళవారం పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రసాద్‌పై వచ్చిన ఆరోపణలపై నిజానిజాలను ఆరా తీశారు. విద్యార్థులతో లెటర్లు రాయించి వారు లెటర్ల రూపంలో ఏమి రాశారో వాటి ఆధారంగా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. తప్పు చేసినట్లు రుజువైతే ఎంతటి వారైనా సహించేది లేదని, కచ్చితంగా వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

గాండ్లపెంట : గాండ్లపెంట సమీపంలోని మునగలవారిపల్లి క్వాటర్స్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం కాలనీ మహిళలు కోరారు. వారు మాట్లాడుతూ క్వాటర్స్‌లో 6 నెలలుగా తాగునీటి సమ స్య నెలకొందన్నారు. కాలనీలో 40 కుటుంబాలు ఉండగా ఒక చేతిపంపు ఉందని, అందులో కూడా నీరు అరకొరగానే వస్తున్నాయన్నారు. తాగునీటి సమస్యపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ప్రయోజనం లేదన్నారు. విధిలేని పరిస్థితుల్లో సమీపంలోని ఉన్న వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని ఆవేద వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్నికల శిక్షణ నుంచి ఉపాధ్యాయుల మినహాయింపు

పుట్టపర్తి : జిల్లాలో పదో తరగతి పరీక్షల స్పాట్‌కు వెళ్లే ఉపాధ్యాయులు ఎలక్షన్ ట్రైనింగ్ క్లాసులకు ప్రస్తుతం హాజరు కావాల్సిన అవసరం లేదని డిఇఒ మీనాక్షి, తెలిపారు. ఈ నెల 3, 4వ తేదీల్లో జరిగే ఎలక్షన్ క్లాసులకు ఆర్డర్స్ పొందిన ఉపాధ్యాయులు హాజరు కావాలని, పదో తరగతి స్పాట్ కు వెళ్లే ఉపాధ్యాయులు ప్రస్తుతం హాజరు కావాల్సిన అవసరం లేదని తెలిపారు. వీరికి 10వ తేదీ తరువాత కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ ట్రైనింగ్ క్లాసులు ఉంటే ఆ రోజు సెలవు దినంగా ప్రకటించాలన్నారు. తిరిగి మరొక రోజు స్కూల్ నిర్వహించాలన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ముదిగుబ్బ : స్థానిక సచివాలయం-3లో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మలకవేముల డాక్టర్ లక్ష్మి ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. మంగళమడక గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి పనులను, ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ నాగశేషాచలరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట వైద్య, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

4న వికలాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు

గోరంట్ల రూరల్ : వికలాంగ విద్యార్థులకు వీల్‌ఛైర్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాల పంపిణీ కోసం ఈ నెల 4వ తేదీ పుట్టపర్తి భవిత కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ జాన్ రెడ్డెప్ప తెలిపారు. గోరంట్ల, నల్లమాడ, బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల పరిధిలోని వికలాంగ విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

5న ఉచిత గుండె వైద్య శిబిరం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పుట్టపర్తి రోడ్డులో ఉన్న స్పందన ఆసుపత్రిలో ఈ నెల 5వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు.

బీఎస్పీ ధర్మవరం ఇన్‌ఛార్జిగా సాకే వినయ్‌కుమార్

ధర్మవరం టౌన్ : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కె.వినయ్ కుమార్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు తెలిపారు. ఆయన మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పలువురు యువకులు బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి నాగరాజు పాల్గొన్నారు.

టిడిపిలోకి వలసలు

కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

గాండ్లపెంట మండలంలోని మల్లమీదపల్లి పంచాయితీకి చెందిన ఎస్.గంగాద్రి ఆధ్వర్యంలో మంగళవారం పలువురు వైసిపి నాయకులు పట్టణంలోని కందికుంట నివాసంలో కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపికి చెందిన కె.రామాంజనేయులు, పి.చంద్ర, మహేష్, రామ్మోహన్, నరసింహులు, రామచంద్ర, నరసింహులు, పి.నరసింహులు, కదిరిరప్ప, రమణ, శ్రీని వాసులు, సంతోష్, అంజనప్ప తదితరులకు కందికుంట టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ అరాచక పాలన సాగిస్తున్న వైసిపి నుంచి ప్రజలకు విముక్తి కల్గించి రాష్ట్రంలో కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆదెప్ప నాయుడు, ఎస్ఆర్.వెంకటనారాయణ, పి.రమణ, నారాయణస్వామి, జి.రమణ, రఘు, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి : బుక్కపట్నం మండలంలోని పాముదుర్తి గ్రామంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో వైసిపి సర్పంచ్ జ్యోతి అధ్వర్యంలో 300 మందికి పైగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర, ఎంపి అభ్యర్థి పార్థసారథి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ముందుగా టిడిపి నాయకులపై గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పల్లె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందన్నారు. స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులను కాజేసి, సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలకు నిధులు నేరుగా మంజూరు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో బివి వెంకటరాముడు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, గుర్రంపాటి కృష్ణమూర్తి, ప్రసాద్, సాకే యశోద, లావణ్యాగౌడ్, గోపాలపురం గంగాధర్, వెంకటరాముడు, సతీష్ రాయల్, కార్యకర్తలు పాల్గొన్నారు..

ఓబులదేవరచెరువు : మండలంలోని కొండకమర్ల పంచాయతీకి చెందిన 14 వైసిపి కుటుంబాలు బుక్కపట్నం మండలంలోని పాముదుర్తి పంచాయతీలో నిర్వహించిన జయహో బిసి సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పల్లె టిడిపి కండువా వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో ఇమ్రాన్, మురళి, నాగరత్నం, గజ్జిబండ తండాకు చెందిన జయనాయక్, ప్రసాద్‌నాయక్, చంద్రనాయక్, వెంకటేష్ నాయక్, రాజునాయక్, ముడవత్ మంగమ్మబాయి, కుమావత్ శాంతమ్మ, లక్ష్మీదేవిబాయి, శాంతి బాయి, సాకేబాయిా ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, రాజారెడ్డి, డాక్టర్ జాకీర్, రామాంజనేయులు, సుధాకర్, అంజనప్ప, ు కొండే ఈశ్వరయ్య, ఇర్షాద్ ఖాన్, షానవాజ్ పాల్గొన్నారు.

చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

చేనేత 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆలిండియా వీవర్స్ ఫెడ రేషన్ ధర్మవరం తాలూకా అధ్యక్షురాలు జయశ్రీ, గౌరవాధ్యక్షులు గడ్డం పార్థసారథి పేర్కొన్నారు. పట్టణం లోని జయశ్రీ నివాసంలో మంగళవారం ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడారు. ధర్మవరంలో అన్ని వర్గాల ప్రజలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి చేనేత పరిశ్రమ ప్రస్తుత్తం నిర్వీర్యం అయింద న్నారు. బ్యాంకుల్లో చేనేత కార్మికులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని, 90 శాతం సబ్సిడీతో ముడి సరుకులు ఇవ్వాలని, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, విద్యాసంస్థలతో సహా అన్ని ప్రభుత్వ సంస్థల్లో చేనేత వస్త్రాలనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, చేనేతల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. చేనేత కులాల కార్పొరేషన్‌కు రాష్ట్ర బడ్జెట్లో రూ. 4వేల కోట్లు కేటాయించాలని, కార్మికులకు 45 ఏళ్లకు పింఛన్ ఇవ్వాలని, ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం, టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు శేషాద్రి, గంగాధర్, ప్రవీణ్, కృష్ణమూర్తి, రమేష్, నారాయణస్వామి పాల్గొన్నారు.

పరిగి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-పరిగి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు కెసికె నాయక్, డేటా మేనేజర్ సుబ్బారావు, పర్యవేక్షకులు గోపి సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించాలని, 3 నెలల సమయంలోనే పిహెచ్‌సిలో నమోదు చేయించాలన్నారు. అనంతరం వారు హొన్నంపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో గర్భిణులు, చిన్నపిల్లలకు అందించిన టీకాలు, ఇతర సేవలపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించారు. 'ఆశాడే'లో పిహెచ్‌సి వైద్యాధికారులు డా.నవీన, డా.స్వరూపారెడ్డి మాట్లాడుతూ అబ్బాయికి 21, అమ్మాయికి 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎంఎల్‌హెచ్‌పిలదే అన్నారు. ఊటుకూరులో ప్రారంభం కానున్న పిహెచ్‌సికి నియమితులైన వైద్యాధికారులు డా.సురేష్ కుమార్, డా.రూబి మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వన్నప్ప, పిహెచ్ఎన్ వెంకమ్మ, పర్యవేక్షకులు రేణుక, రవీంద్ర, వాసు, వేణు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామాల పర్వం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండలంలోని మల్లాపల్లి పంచాయతీకి చెందిన 23 మంది గ్రామ వాలంటీర్లు మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒ సూర్యనారాయణకు రాజీనామా పత్రుల అందజేశారు. వారు మాట్లాడుతూ టిడిపి ఫిర్యాదు మేరకు వాలంటీర్లు ఎన్నికల్లో పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ ఆదేశించడం బాధాకరమన్నారు. రాజీనామా చేయడం ద్వారా జగన్‌ను మరోమారు సిఎం చేసుకోవడానికి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించడానికి సులువుగా ఉంటుందన్నారు. రాజీనామా చేసిన వారిలో గణేష్ యాదవ్, రెడ్డప్ప, గంగోత్రి, భారతి, గోవర్ధన్, నాగమణి, భవాని, గిరీష్, జానకి, అనిల్ కుమార్, శారద, పవన్ కుమార్, బేబీ, మౌలాలి, మల్లిక, సునీత, సురేష్, తదితరులు ఉన్నారు.

బత్తలపల్లిలో పది మంది

బత్తలపల్లి : స్థానిక గ్రామ సచివాలయం-2 పరిధిలోని పది మంది వాలంటీర్లు తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్‌కు అందజేశారు. వారు ఆదివారమే రాజీనామా చేశారని, తాము సోమవారం సిఎం పర్యటనలో ఉన్నందున మంగళవారం ఎంపిడిఒ శివనాగప్రసాద్‌కు తెలియజేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకుల ఆరోపణలు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో మనస్థానం చెంది రాజీనామా చేసినట్లు వివరించారు. కూటమికి వ్యతిరేకంగా వైసిపి తరఫున ఎన్నికల ప్రచారం చేస్తామని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో పరశురాంబాబు, కాటమయ్య, శివయ్య, బి.గంగాధర్, శ్రీకాంత్, కె.శివయ్య. ఆర్.యశ్వంత్, తదితరులు ఉన్నారు.

పరిగిలో నలుగురు

మండలంలోని శ్రీరంగరాజపల్లికి చెందిన నలుగురు వాలంటీర్లు రాజీనామా పత్రాలను సచివాలయ సెక్రటరీ నజ్మాకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని వైసిపి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో హరీష్, సోహేల్, శ్రీనివాస్‌రెడ్డి, వికాస్ ఉన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం.. ముగ్గురికి గాయాలు

గోరంట్ల రూరల్ : మండలంలోని వానవోలు పంచాయతీ పెట్లకుంట్లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి పిచ్చికుక్క స్వైరవిహారం చేయడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పిచ్చికుక్క ఆరుబయట నిద్రిస్తున్న మునియప్ప, గంగులమ్మ, లక్ష్మీదేవితో పాటు రెండు ఆవు దూడ లు, రెండు ఆవులను కరచినట్లు గ్రామస్తులు తెలిపా రు. గాయపడిన ముగ్గురిని గోరంట్ల ప్రభుత్వా సుపత్రికి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పిచ్చికుక్కను గ్రామస్తులు చంపేశారు.

స్వాధీనం చేసుకున్న మద్యం, బైక్

కర్నాటక మద్యం, బైక్ సీజ్

హిందూపురం : లేపాక్షి మండలంలోని సిరివరం నుంచి కంచి సముద్రం గ్రామం వెళ్లే రహదారిలో తిరుమల దేవరపల్లి క్రాస్ వద్ద మంగళవారం సెబ్ సిబ్బంది కర్నాటక మద్యంను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒకరిని అదపులోకి తీసుకుని, బైక్‌ను సీజ్ చేసినట్లు సెబ్ ఎస్ఐలు రాంప్రసాద్, కమలాకర్ తెలిపారు. స్థానిక సెబ్ స్టేషన్ వద్ద హిందూపూర్ సెబ్ సిఐ రాజశేఖర్‌గౌడ్ పట్టుడిన మద్యం వివరాలు వెల్లడించారు. అందిన సమచారం మేరకు కాపు కాచి సిరివరం గ్రామానికి చెందిన చిన్న సంజీవప్ప గారి ఆదినారాయణప్ప బైక్‌పై 10 బాక్సుల కర్నాటక మద్యం తరలిస్తుండగా అదపులోకి తీసుకుని మద్యం, బైక్ సీజ్ చేశారన్నారు. దాడుల్లో వెంకటేష్, ప్రకాష్, ఆంజనేయులు పాల్గొన్నట్లు తెలిపారు.

'మేమంతా సిద్ధం' యాత్రలో మీడియాపై ఆంక్షలు

తనకల్లు : సిఎం జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో మీడియాపై పోలీసు యం త్రాంగం ఆంక్షలు విధించింది. మండలంలోని చీకటిమానుపల్లి వద్ద బస చేసిన సిఎం జగన్‌ను మంగళ వారం ఉదయం పాత్రికేయులు కలిసేందుకు గంటల తరబడి ఎదురు చూసినా ఫలితం లేకపోయింది. దీంతో పలువురు జర్నలిస్టులు మీడియా అంటే అంత చులకన భావం ఎందుకని పెదవివిరిచారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేసే పాత్రికేయులకే విలువ ఇవ్వకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు.

భవిత కేంద్రాలతో ప్రత్యేక అవసరాల చిన్నారులకు భవిష్యత్తు

హిందూపురం : భవిత కేంద్రాలతోనే ప్రత్యేక అవసరాల చిన్నారులకు భవిష్యత్తు ఉంటుందని అలెస్కో జిల్లా అధికారి ఆనందబాబు, ఎంఇఒలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంజిఎం పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో మంగళవారం ఎంఇఒ గంగప్ప అధ్యక్షతన ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆర్థోసర్జన్ డేవిడ్ రాజు, ఆడియో లార్జెస్ట్ అనిత, సైకాలజిస్ట్ రాణి, ఫిజియోథెరపిస్టులు అనిల్, రమేష్ 368 మందిని పరీక్షించి 200 మందిలో వివిధ లోపాలు ఉన్నట్లు గుర్తించారు. నెల రోజుల అనంతరం ఉపకరణాలు పంపిణీ చేస్తారన్నారు.

వికలాంగ బాలుడిని పరీక్షిస్తున్న వైద్యులు డేవిడ్ రాజు